క్లుప్తంగా

కొనసా..గుతున్న 'క్యూ'



నవాబుపేట: మండల కేంద్రంలో ఆధార్ అప్‌గ్రేడ్ కోసం జనాల క్యూలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. పైగా ప్రభుత్వం తాజాగా గ్యారంటీ పథకాల అమలుకు దరఖాస్తులు తీసుకుంటున్న తరుణంలో ఆధార్ లింక్ సైతం ముఖ్యమని భావిస్తున్న జనం కేంద్రాల వద్దకు తరలివస్తున్నారు. గురువారం విపరీతంగా రద్దీ ఏర్పడింది.

పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ

భూత్పూర్: మద్దిగట్లలో గురువారం పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన బత్తిని కాంతారెడ్డి, హరీష్ కుమార్‌రెడ్డి, తరుణ్ కుమార్‌రెడ్డి వ్యవసాయ పొలంలో సొంత ఖర్చుతో కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ ప్రియాంక పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

మిడ్జిల్: మండలంలో పెండింగ్‌లో ఉన్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను గురువారం మిడ్జిల్‌లో 21 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అందజేశారు. మండల ప్రత్యేకాధికారి వెంకటేష్, తహసీల్దార్ రాజునాయక్, మాజీ ఎంపీపీ కాంతమ్మ, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్: హేమాజీపూర్‌లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హేమాజీపూర్ ప్రజలు తమ గ్రామానికి బస్సు రాకపోకలు పెంచాలని విన్నవించారు. పెద్దరేవల్లిలో రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులకు సంబంధించి ఎక్కడా లేదని అందుకు దానికి సంబంధించిన ఫారం ఇవ్వాలని పలువురు అధికారులను వేడుకున్నారు.

ఫలితాలు సాధించాలి

హన్వాడ: ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని మండల విద్యాధికారి రాజునాయక్ సూచించారు. గురువారం మండల వనరుల కేంద్రంలో లక్ష్యం, ఉన్నతి, ఎఫ్‌ఎల్‌ఎన్ ప్రోగ్రాంలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

జడ్చర్ల టౌన్: పాఠశాలల్లో తరగతుల వారీగా సామర్థ్యాలు సాధించాలని నోడల్ అధికారి జగదీశ్‌కుమార్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. గురువారం బాదేపల్లి జెడ్పీహైస్కూల్‌లో 6 స్కూల్‌కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో ఎఫ్‌ఎల్‌ఎన్‌పై సమీక్ష నిర్వహించారు. ఎంఈఓ మంజులాదేవి పాల్గొన్నారు.

దుష్ప్రచారం మానుకోండి

స్టేషన్ మహబూబ్‌నగర్: తబ్లిక్ జమాత్ సంస్థపై బీజేపీ ఎంపీ బండి సంజయ్ చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలని సామాజిక వేత్త, కాంగ్రెస్ నాయకుడు హనీఫ్ అహ్మద్ కోరారు. గురువారం జిల్లాకేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. వ్యాఖ్యలను వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేశారు.

బిల్లులు చెల్లించాలి

మహబూబ్‌నగర్ న్యూటౌన్: మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో కలెక్టరేట్ ముందు ధర్నా చేపడుతామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి హెచ్చరించారు. గురువారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడారు. పట్టణ కన్వీనర్ రాజ్‌కుమార్, సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిద్ధమ్మ, అరుణ, జయమ్మ, కవిత, సునీత పాల్గొన్నారు.

కార్యవర్గ సభ్యుడిగా నవేంద్ర

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా కాయం నవేంద్రకు అవకాశం దక్కింది. ఈ మేరకు వివరాలను ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి అవకాశం ఇచ్చినందుకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

చిత్తశుద్ధి నిరూపించుకోవాలి



మహబూబ్‌నగర్ రూరల్: అసెంబ్లీ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలుపుకోవాలని.. ఎస్సీ వర్గీకరణపై చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని దక్షిణ తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెపోగు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం మాచన్‌పల్లిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. వచ్చేనెల 27న ఎమ్మార్పీఎస్ జిల్లా స్థాయి సదస్సు ఉంటుందని, రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న హాజరవుతున్నారని తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ జంబులయ్య, నాయకులు పాల్గొన్నారు.

సాగు పెరగాలి

అడ్డాకుల: యాసంగిలో నూనె గింజల సాగు పెరగడానికి రైతులు నువ్వులను ఎంచుకోవచ్చని ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ భరత్‌భూషణ్ అన్నారు. జానంపేట వద్ద గురువారం రైతులతో మాట్లాడారు. ఎకరానికి రెండున్నర కిలోల విత్తనాలను ఇసుకలో కలిపి చల్లుకుంటే 80–90 రోజుల్లో పంట చేతికొస్తుందని తెలిపారు. ఏఈఓ శివలీల తదితరులు ఉన్నారు.



అప్పన్నపల్లిలో..



మిడ్జిల్‌లో ..



తిమ్మసానిపల్లిలో..



నవాబుపేటలో..

సంక్షేమమే ధ్యేయంగా 'ప్రజాపాలన'

సాక్షినెట్‌వర్క్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో గురువారం ఆయా గ్రామాలు మండల కేంద్రాల్లో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. 'ప్రజాపాలన'లో భాగంగా మొదటి రోజు గురువారం పట్టణ ప్రజల నుంచి అధికారులు అభయహస్తం దరఖాస్తులను స్వీకరించారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 49 వార్డులకు గాను ఎనిమిది వార్డులలో ఈ కార్యక్రమం చేపట్టారు. మంది మాత్రమే పూర్తి వివరాలు నమోదు చేసి తిరిగి అధికారులకు అందజేశారు. మొత్తం 11,585 మందికి గాను 3,133 మంది మాత్రమే (27.04 శాతం) దరఖాస్తు ఫారాలను నింపి అందించారు. కాగా, మొదటగా 23వ వార్డులోని దోబీవాడ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన అభయహస్తం కార్యక్రమానికి స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ శ్రీకారం చుట్టారు. అలాగే ఆయా వార్డులను కేంద్రాలను ఆర్‌డీఓ అనిల్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ డి.ప్రదీప్‌కుమార్, ఏఎంసీ పవన్‌కుమార్, ఎంఈఓ బస్వరాజ్ పరిశీలించారు.

● మహబూబ్‌నగర్ రూరల్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో లబ్ధిదారులు అధిక సంఖ్యలో దరఖాస్తులు సమర్పించారు. అధికారులు ప్రజల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కౌంటర్లను ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిన ప్రజలు సైతం తరలివచ్చి దరఖాస్తులు ఇవ్వడం విశేషం. జనవరి 6వరకు కార్యక్రమం ఉంటుందని ఎంపీడీఓ జ్యోతి, తహసీల్దార్ సుందర్‌రాజ్, ఎంపీఓ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సర్పంచ్‌లు మల్లికార్జున్‌రెడ్డి, గంగన్న, లాలమ్మ, విజయశాంతి తదితరులు పాల్గొన్నారు.

● నవాబుపేట మండలంలో 5 గ్రామాల్లో 38 కౌంటర్లు ఏర్పాటు చేశారు. మొత్తం 1500 దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీఓ శ్రీలత, తహసీల్దార్ మల్లికార్జున్‌రావు, ఎంపీఈఓ బద్రునాయక్, సర్పంచ్‌లు గోపాల్‌గౌడ్, కృష్ణ, జంగమ్మ, పాండు, వెంకటేష్ పాల్గొన్నారు.

● అడ్డాకుల మండలంలో గురువారం అధికారులు ప్రజా పాలనలో భాగంగా నాలుగు గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. తహసీల్దార్ ఘన్సీరాం నాలుగు గ్రామాల్లో కలిపి 518 దరఖాస్తులు అందినట్లు పేర్కొన్నారు. చిన్నమునుగల్‌ఛేడ్‌లో ఇతర సమస్యలపై 16 దరఖాస్తులు, పెద్దమునుగల్‌ఛేడ్‌లో ఇతర సమస్యలపై 27 దరఖాస్తులు అందినట్లు అధికారులు వివరించారు.



జైనల్లీపూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీడీఓ జ్యోతి, ఎంపీఓ నరేందర్‌రెడ్డి

● మూసాపేట మండలంలో ప్రజా పాలనలో మొదటి రోజు 249 దరఖాస్తులు అందినట్లు తహసీల్దార్ బ్రహ్మంగౌడ్ తెలిపారు.

● మిడ్జిల్‌లో మొదటి రోజు 865 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ రాజునాయక్ తెలిపారు.

● కోయిల్‌కొండ పరిధిలో 2863 దరఖాస్తులు తీసుకున్నట్లు మండల ప్రత్యేకాధికారి మధుసుదన్‌గౌడ్, ఎంపీడీఓ జయరాములు, తహసీల్దార్ భరత్‌గౌడ్ తెలిపారు.

● హన్వాడలో 873 దరఖాస్తులు స్వీకరించారు

● రాజాపూర్‌లో మండలంలో గురువారం నాలుగు గ్రామ పంచాయతీల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు మొత్తం 501 దరఖాస్తులు వచ్చాయి.

● భూత్పూర్ మండలంలో 1028, కాగా మున్సిపాలిటీలో 591 దరఖాస్తులు అందాయి.

● చిన్నచింతకుంటలో కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డీఆర్‌డీఏ యాదయ్య పరిశీలించారు.

గ్రామ పంచాయతీల వారీగా దరఖాస్తులు ఇలా..

గ్రామం	దరఖాస్తుల సంఖ్య
మహబూబ్‌నగర్ రూరల్ మండలంలో	
జైనల్లీపూర్	117
లాల్యానాయక్ తండా	77
మణికొండలో	277
మాచన్‌పల్లిలో	286
నవాబుపేట మండలంలో..	
నవాబుపేట	305
పోమాల్	409
చౌడూర్	250
కాకర్లపహడ్	259
మరికల్	277
అడ్డాకుల మండలంలో..	
చిన్నమునుగల్‌ఛేడ్‌లో	112
పెద్దమునుగల్‌ఛేడ్‌లో	271
కాటవరంలో	114
తిమ్మాయిపల్లిలో	21
మూసాపేటలో ..	
తుంకినీపూర్‌లో	72
అచ్చాయపల్లిలో	34
చక్రాపూర్‌లో	86
స్ఫూర్తితండాలో	57
మిడ్జిల్‌లో	
మిడ్జిల్‌లో	262
దోనూర్	202
బోయిన్‌పల్లిలో	265
చిల్వేర్‌లో	136
కోయిల్‌కొండ మండలంలో	
కోయిల్‌కొండ	631
అంకిళ్ల	128
పారుపల్లి	851
ఆచార్యాపూర్	182
అభంగపట్నం	722
గార్లపహాడ్‌లో	349
బాలానగర్‌లో	
పెద్ద రేవల్లి	357
బోడగుట్ట తండా	105
నేలబండ తండా	73
చెన్నంగుల గడ్డ తండా	87
కేతిరెడ్డిపల్లిలో	160
పెద్దాయపల్లిలో	191
మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ	
ఒకటో వార్డు	296
మూడో వార్డు	470
ఐదో వార్డు	185
11వ వారు	612
19వ వార్డు	235
23వ వారు	505
44వ వార్డు	602
49వ వార్డు	228
హన్వాడలో..	
రామన్నపల్లి	193
యారోనిపల్లి	135
వెంకటమ్మకుంట తండా	125
కొనగట్టుపల్లి	157
దాచక్‌పల్లి	211
అత్యకుంట తండా	152
భూత్పూర్‌లో	
పోతులమడుగులో	312
అన్నాసాగర్‌లో	299
భట్టుపల్లిలో	137
ఎల్కిచర్లలో	279
మహమ్మదాబాద్‌లో..	
కంచన్‌పల్లి	172
సంగాయపల్లి	121
మొకర్లాబాద్	165
మంగంపేట్	190
గండేడ్‌లో	
జానంపల్లి	260
జంగంరెడ్డిపల్లి	97
గోవిందపల్లి	45
గండేడ్	260
చిన్నచింతకుంట	
ఉంధ్యాల	386
చిన్నచింతకుంట	532
ఏదులాపూర్	103
చిన్నవడ్డేమాన్	179
రాజాపూర్‌లో	
రాజాపూర్	212
నర్సింగ్‌తాండా	40
తిర్మలాపూర్	79
ఖానాపూర్	170

నేడు ఎనిమిది కేంద్రాల్లో స్వీకరణ

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: 'ప్రజాపాలన'లో భాగంగా రెండో రోజు శుక్రవారం పట్టణంలోని మరో ఎనిమిది కేంద్రాల్లో అభయహస్తం దరఖాస్తు ఫారాలను తీసుకోనున్నారు. ఆరో వార్డు పరిధిలోని మహిళా సంఘం కమ్యూనిటీ హాలు, ఏడో వార్డు పరిధిలోని మహిళా సంఘం కమ్యూనిటీ హాలు (పద్మావతీకాలనీ)లో, 13వ వార్డు పరిధిలోని బండమీదిపల్లి రెవెన్యూ వార్డు కార్యాలయంలో కౌంటర్లను ఏర్పాటు చేశారు. 16వ వార్డు పరిధిలోని బోయపల్లి రెవెన్యూ వార్డు కార్యాలయంలో, 18వ వార్డు పరిధిలోని ఆంజనేయస్వామి దేవాలయం (న్యూప్రేమ్ నగర్) వద్ద, 33వ వార్డు పరిధిలోని మున్సిపల్ కమ్యూనిటీ హాలు (టీడీగుట్ట - ఫైర్‌స్టేషన్) లో 13 కౌంటర్లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా 43వ వార్డు పరిధిలోని సెంట్రల్ లైబ్రరీ (రాంనగర్)లో, 46వ వార్డు పరిధిలోని మహిళా కమ్యూనిటీ హాలు (మోనప్పగుట్ట)లో కార్యక్రమం నిర్వహించనున్నారు.

ఒక్కరోజే అనుకుంటున్నారు..



ప్రజాపాలనలో భాగంగా ఒక్కరోజే దరఖాస్తులు తీసుకుంటారనే అపోహతో జనం ఎగబడుతున్నారు. కాగా ప్రజలకు అర్థం అయ్యేవిధంగా అధికారులు చెబుతున్నా పలువురు ఆందోళనకు గురవుతున్నారు. విషయంపై అందరికీ అవగాహన కల్పించాలి. అప్పుడే అధికారులపై ఒత్తిడి లేకుండా కార్యక్రమం సజావుగా సాగుతుంది.

–అంజనేయులు, నవాబుపేట



మూసాపేట మండలం స్ఫూరితండా దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

బారులు తీరిన జనం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: 'ప్రజాపాలన'లో భాగంగా మొదటి రోజు 'అభయహస్తం' దరఖాస్తు ఫారాలను తీసుకునేందుకు పట్టణ ప్రజలు ఆయా కేంద్రాల్లో బారులు తీరారు. ఆ తర్వాత వాటిని పూర్తిచేసి తిరిగి ఇవ్వడంలో కొంత ఆలస్యమైంది. ఇంకా వారం రోజుల గడువు ఉండటంతో చాలా మంది దరఖాస్తు ఫారాలను తీసుకుని తమ ఇళ్లకు చేరుకున్నారు. కొన్ని కేంద్రాల్లో ఈ ఫారాలను ఒక్కొక్కరు నాలుగైదు తీసుకోవడంతో కొరత ఏర్పడింది. దీంతో మరికొందరు బయట జిరాక్స్ తీయించి పూర్తి చేసి అధికారులకు అందజేశారు.

జిరాక్స్ తీయించి ఇచ్చాను

నేను ఓ ప్రైవేట్ పాఠశాలలో ఆయాగా పనిచేస్తాను. సాయంత్రం దరఖాస్తు కేంద్రానికి వెళ్లగా ఫాంలు అయిపోయాయని అధికారులు చెప్పారు. దీంతో బయట జిరాక్స్ తెచ్చి పూర్తి చేసి అందజేశాను. నా భర్త పదేళ్ల క్రితమే ఎటో వెళ్లిపోయి తిరిగి రాలేదు. నాకున్న ఒక్క కుమార్తెకు మా పుట్టింటి వారే పెళ్లి చేశారు. అద్దె ఇంట్లోనే నివాసం ఉంటున్నాను. గతంలో పట్టా ఇచ్చినా కొన్నేళ్ల తర్వాత అధికారులు వెనక్కి తీసుకున్నారు. ఈసారైనా ఇందిరమ్మ ఇల్లు వస్తుందని ఆశిస్తున్నాను. – టి.విద్యాబాయి, పాతపాలమూరు, 11వ వార్డు, మహబూబ్‌నగర్

సీనియర్ అధికారికి మెమో జారీ

సాక్షి ఎఫెక్ట్..

రాజాపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ యశ్వంత్‌కు డీఎంహెచ్‌ఓ కృష్ణ గురువారం మెమో జారీ చేశారు. గత శనివారం సిబ్బందికి సంబంధించిన బిల్లులు చేయకుండా యశ్వంత్ వేధింపులకు గురిచేస్తున్నాడని సాక్షిలో కథనం రావడంతో చర్యలు తీసుకున్నారు. కాగా విషయంపై ప్రజలు, వైద్యసిబ్బంది గురువారం మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి సైతం ఫిర్యాదు చేశారు.

ఆరు గ్యారంటీలతో మేలు

మహమ్మదాబాద్: ఆరు గ్యారంటీలతో ప్రజలకు మేలు జరుగుతుందని.. ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా గురువారం మంగంపేట్‌లో ప్రజాపాలనలో పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను తీసుకున్నారు.

ఉత్సాహంగా క్రికెట్ మ్యాచ్

మహబూబ్‌నగర్ క్రీడలు: క్రిస్మస్ పండుగ సంబరాలను పురస్కరించుకొని యంగ్ మెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంబీసీ మైదానంలో గురువారం క్రికెట్ టోర్నీ నిర్వహించారు. కల్వరి ఎంబీ చర్చి పాస్టర్స్, టౌన్ పాస్టర్స్ అసోసియేషన్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టౌన్ పాస్టర్స్ జట్టు విజయం సాధించింది. కల్వరి ఎంబీ చర్చి చైర్మన్, సీనియర్ పాస్టర్ రెవరెండ్ ఎస్.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వైఎంసీఏను ప్రారంభించిన ఎం.పాల్‌ను ఘనంగా సన్మానించారు. వైఎంసీఏ అధ్యక్షుడు విజయ్‌కుమార్ శాస్త్రి, ఉపాధ్యక్షులు బీఏ.జాకబ్, కార్యదర్శి ఆండ్రూస్ ఏలియాస్, కోశాధికారి స్టీవెన్, ఆర్గనైజర్ వాల్టర్‌సన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

చిన్నచింతకుంట: మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఘనంగా నిర్వహించారు. చిన్నచింతకుంటలో మండల కోఆప్షన్ మెంబర్ మహిమూద్, అప్పంపల్లిలో అధ్యక్షుడు నర్సింహులు, దమగ్నాపూరం, నెల్లికొండి, ఉంధ్యాల, ముచ్చింతల తదితర గ్రామాల్లోనూ పార్టీ జెండాలను ఆవిష్కరించారు.

కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదు



మాచారంలో దరఖాస్తు స్వీకరిస్తున్న కలెక్టర్ రవినాయక్, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

సాక్షినెట్‌వర్క్: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి గ్యారంటీ పథకాలు అందుతాయని కలెక్టర్ రవినాయక్, స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తెలిపారు.గురువారం మాచారంలో ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. అదనపుకలెక్టర్ మోహన్‌రావు, సీఈఓ జ్యోతి, తహసీల్దార్ సత్యనారాయణరెడ్డి, ఎంఈఓ మంజులాదేవి పాల్గొన్నారు. ప్రజలు ఇప్పటి నుంచి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. గురువారం మిడ్జిల్ మండల కేంద్రంలో ప్రజాపాలనలో మాట్లాడారు. మండల ప్రత్యేకాధికారి వెంకటేష్, ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖా, తహసీల్దార్ రాజునాయక్ తదితరులు ఉన్నారు. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి రాజాపూర్ మండల కేంద్రంతో పాటు ఖానాపూర్ ప్రజాపాలన లో పాల్గొన్నారు. ఖానాపూర్‌లో దేశ్‌ముఖ్‌ల భూములను పేదరైతులకు పట్టాలు ఇచ్చేవిధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, డీటీ భరత్‌కుమార్, సర్పంచ్ యాదమ్మ పాల్గొన్నారు.

భక్తులకు అండ.. కాంతిమల్లై కొండ

● నేడు వైభవంగా మహాపడిపూజ



పడి వెలిగిస్తున్న స్వాములు.



మహమ్మదాబాద్ అయప్ప దేవాలయం.

గండేడ్/మహమ్మదాబాద్: ఉమ్మడి మండల పరిధిలో వెలసిన ఒకే అయ్యప్ప ఆలయమైన మహమ్మదాబాద్‌లోని స్వామి వారి సన్నిధి భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతోంది. కాంతిమల్లై కొండ ప్రసిద్ధిగాంచిన ఈ క్షేత్రం దినదినాభివృద్ధి చెందుతూ ఉమ్మడి మండలాన్ని ప్రత్యేకంగా నిలుపుతోంది. ఎత్తైన కొండపై వెలసిన స్వామివారి ఆలయం మహమ్మదాబాద్ రెవెన్యూ శివారులో కేజీబీవీకి వెనుక వైపు.. మహబూబ్‌నగర్ చించోలీ జాతీయ రహదారికి అరకిలోమీటర్ దూరంలో కంచన్‌పల్లి దారిలో ఉంది. అయప్ప మాలధారుల సంఖ్య ఏటేటా పెరుగుతుండడంతో అప్పట్లో మండలంలో అయ్యప్ప ఆలయ నిర్మాణం చేయాలని సంకల్పించారు. మాజీ మంత్రి కమతం రాంరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి తదితర వందలాది మంది దాతల సహకారంతో పనులు చేపట్టారు. దాదాపు రూ. కోటి వరకు వెచ్చించి సుందరంగా ఆలయాన్ని తీర్చిదిద్దారు. ఇంకా కొంతమేర పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఇక్కడి ఆలయంలో పదునెట్టాంబడి(పద్దెనిమిది మెట్లు) ఏకశిలపై చెక్కారు. ఏటా మహాపడిపూజ, అయప్ప జన్మదినం సందర్భంగా పదునెట్టాంబడిపై పడి వెలిగిస్తారు. ఇక్కడ ఏర్పాటు చేసిన పలు విగ్రహాలు తదితరాలను ప్రత్యేక ఆళ్లగడ్డ నుంచి తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. ఆలయ ప్రాంగణంలో 48 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు, ఇదే కొండపై సాయిబాబా ఆలయ నిర్మాణానికి సన్నాహాలు సాగుతున్నాయి. కుమారస్వామి, అయప్పస్వామి, దుర్గమాతల దర్శనార్థం భక్తులు నిత్యం వస్తుంటారు. ఏటా డిసెంబర్ 29న మహాపడిపూజ వైభవంగా నిర్వహిస్తున్నారు. హన్వాడ, కోయిల్‌కొండ, గండేడ్, కుల్కచర్ల, పరిగి, దోమ, కోస్గి మండలాలకు చెందిన పలువురు హాజరవుతారు.

కనకాభిషేకం డబ్బుల అందజేత..


మండల పరిధిలోని కాంతిమల శిఖరంపై ఏటా జరుగుతున్న అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమంలో భాగంగా కనకాభిషేకం నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించి ఇదివరకు జరిగిన కనకాభిషేకం డబ్బులను రూ. 2లక్షలకు వేలం పాట ద్వారా దక్కించుకున్న కమతం రాజేందర్‌రెడ్డి గురువారం మాలధారులకు నగదు అందజేశారు. గురుస్వాములు రాజుగౌడ్, గోపాల్, బాల్‌రాజ్, పాండు, నర్సిములు, సోను మణికంఠ పాల్గొన్నారు.

నేడు మహాపడిపూజ..

కాంతిమలై కొండపై శుక్రవారం అయప్ప మహాపడిపూజ నిర్వహించనున్నట్లు గురుస్వాములు శ్రీనివాస్, రాజుగౌడ్‌లు తెలిపారు. ఉదయం 6గంటలకు గ్రామ శివాలయం నుంచి కాంతిమల వరకు గణపతి, అయప్ప స్వామి కలశాల ఊరేగింపు, పల్లకీ సేవా చేపట్టనున్నారు. 9గంటలకు గణపతి, కుమారస్వామి అలంకరణ మహోత్సవం, 10.30 గంటలకు అయప్పస్వామి పడిపూజ, 12 గంటలకు అష్టాదశ కలశపూజ, అయప్ప అభిషేకం, 1గంటలకు పదునెట్టాంబడిపై దీపారాధన, 2గంటలకు అన్నదానం చేపట్టనున్నారు.

మూసాపేటలో..

అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలోని హరిహర అయ్యప్ప క్షేత్రం వద్ద సంకల్పసిద్ధి అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం మహాపడి పూజ నిర్వహించనున్నట్లు కమిటీ అధ్యక్షుడు ఎస్.తిరుపతయ్యగౌడ్ తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు వివరించారు.



మూసాపేట హరిహర అయ్యప్పక్షేత్రం

మాట నిలబెట్టుకున్నాం



అప్పంపల్లిలో కౌంటర్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర: ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం మెనిఫేస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో భాగంగా ప్రజలు దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తెలిపారు. గురువారం కొకుంట్ల మండల కేంద్రంలో జరిగిన ప్రజాపాలనలో మాట్లాడారు. కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. సమావేశంలో జెడ్పీటీసీ అన్నపూర్ణ, వైస్ ఎంపీపీ సుజాత, సర్పంచ్ స్వప్న, ఎంపీడీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజలు ఆయా గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ రవినాయక్ తెలిపారు. గురువారం డోకూర్‌లో ప్రజాపాలన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ప్రత్యేక అధికారి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నచింతకుంట: ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అప్పంపల్లిలో నిర్వహించిన గ్రామసభకు హాజరయ్యారు. దరఖాస్తుల స్వీకరణ పరిశీలించారు. డీఆర్‌డీఏ యాదయ్య, ఎంపీఓ అనిల్‌కుమార్, ఏఈపీఆర్ కురుమూర్తి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

అడ్డాకుల: పోల్కంపల్లికి చెందిన శ్రీనివాసులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా.. బాధితుడిని గురువారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేశారు. జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ, అచ్చాయపల్లి సర్పంచ్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.